శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

పదవులను బాధ్యతగా భావించాలి

- మంత్రి నారాయణ
- నామినేటెడ్ పదవులు పొందిన వారికి మంత్రి సూచన
- మంత్రి నారాయణకు ఘనంగా సత్కరించిన టీడీపీ నాయకులు
- మీ సహకారంతోనే పదవి, థాంక్యూ మంత్రి
- ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్లు కపిర శ్రీనివాసులు, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్
- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్న మంత్రి నారాయణ

నెల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త –వైద్యం ఇటీవల నెల్లూరులో నామినేటెడ్ పదవులు పొందిన వారికి రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శుభకాంక్షలు తెలిపారు. నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవులు దక్కించుకున్న కొందరు మంత్రిని కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పని చేయాలని వారికి మంత్రి సూచించారు. పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చామని వెల్లడించారు. సమర్థత చాటిన బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకుడికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో పదవులు దక్కించుకున్న కపిర శ్రీనివాసులు, ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మంత్రి నారాయణకు పూల బొకేలతో శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతామని వారు మంత్రికి హామీ ఇచ్చారు. సిటీ డివిజన్ పార్టీ కార్యకర్తలతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించి.. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ కార్యకర్తలు అందుబాటులో ఉండాలని మంత్రి నారాయణ సమీక్షలో పేర్కొన్నారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిని నూతనంగా నామినెటెడ్ పదవులు పొందిన పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సివిల్ సప్లై డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత విజయభాస్కర్‌రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 32971 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.800 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం100.145 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

పెన్నానదికి నీటిని విడుదల చేస్తున్న మంత్రి ఆనం

- సోమశిల రిజర్వాయర్‌లో 74టిఎంసిల నీరు మించకుండా ఉండేలా చూడాలన్న మంత్రి
- మూడు జిల్లాలకు నీటిని అందించేలా ప్రణాళికలు
- 150టిఎంసిల నీటినిల్వ చేసే సామర్థ్యం ఉన్న జిల్లాగా నెల్లూరు
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో కలిపి టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు

సోమశిల (అనంతసాగరం), సెప్టెంబరు 14, ప్రభాతవార్త : చుట్టుప్రక్కల ఉన్న ఐదు జిల్లాల కంటే సోమశిల జలాశయానికి 150 టిఎంసిల నీటిని నిల్వ చేసుకున్న సామర్థ్యం నెల్లూరు జిల్లాకే ఉందని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సోమశిల జలాశయం నుండి 5,6 గేట్ల ద్వారా పెన్నానదికి నీటిని విడుదల చేసి గంగమ్మకు జలహారతిని చ్చారు. అనంతరం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ జలాశయం సామర్థ్యాన్ని తొలుత అనుకున్న దానికన్నా 77 టిఎంసిల సామర్థ్యం వరకు పెంచినప్పటికీ కొన్ని పరిస్థితుల దృష్ట్యా 74 టిఎంసిల వరకు నీటిని నిలువ చేయడం జరుగుతుందన్నారు. కృష్ణానది నుండి శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ ఏర్పాటు చేయడం వలన రాయలసీమ, నెల్లూరుకి నీటి నిల్వకు అవకాశం ఏర్పడిందన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నంధ్యాల జిల్లా లో పర్యటించినప్పు డు కుందునది ప్రవాహం అధికంగా ఉందని అక్కడి నుండి నీరు పెన్నా నదికి చేరుకోవడం జరుగుతుందని గమనించామన్నారు.

❖ సోమశిల జలాశయం శంఖుస్థాపన నుండి ఎన్నో సందర్భాల్లోచేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారన్నారు. ఆదివారం నుండి 20 టిఎంసిల నీటిని విడుదల చేశామని అందులో కండలేరు జలాశయానికి, తెలుగు గంగ, కనుపూరు, కలువాయి కాలువలకు నీటిని విడుదల చేయడానికి తీసుకోవడం జరిగిందన్నారు. కండలేరు సామర్థ్యంమేరకు నీరు చేరుతుందన్నారు. ఫ్లడ్‌ఫ్లో 24 వేల క్యూసెక్కులు పెంచడానికి టైం పడుతుందన్నారు. టెంపుల్ టూరిజం పార్కుల ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రిఆదేశాల మేరకు రూపొందిస్తున్నామన్నారు. రెవెన్యూ అధికారులు, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ సిబ్బంది ఎప్పటికప్పుడు అవసరమైన రక్షణచర్యలు తీసుకోవాలని సూచించారు.లక్ష క్యూసెక్కుల పైన నీరు దాని ప్రభావం ఉంటుందన్నారు. ఆనం సంజీవరెడ్డి తెనాలి ద్వారా కరువు పీడిత మండలాలైన మర్రిపాడు, వింజమూరు, దుత్తలూరుకు నీటిని అందజేసి పనులు ప్రారంభించినట్లు మంత్రి ఆనం తెలిపారు. హైపవర్ కెనాల్ ద్వారా 60 నుంచి 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తుందని అందులో భాగంగా దీపం2కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇవ్వడం, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటివి ఉన్నాయన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతులకు మంచి జరిగేలా చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకు లు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి ఆనంకు స్వాగతం పలికిన కేశవచౌదరి : రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం సోమశిలలో పర్యటించారు. తొలుత సోమశిల జలాశయం నుంచి దిగువకు నీటిని విడుదల చేసే సందర్భంగా సోమశిల ప్రాజెక్ట్ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి మంత్రి ఆనంకు ఘనస్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సన్మానించి బొకే అందజేశారు.

ఇద్దరు హౌసింగ్ ఏఈలు సస్పెండ్

ఉదయగిరి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త గతంలో దుత్తలూరు ఇన్‌ఛార్జీ ఏఈగా పని చేస్తున్నప్పుడు అవినీతికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు రుజువు కావడంతో ఉదయగిరి హౌసింగ్ ఏఈ రామకృష్ణను టీపీ గూడూరు ఇన్‌ఛార్జీ ఏఈగా పని చేస్తున్నప్పుడు అవినీతికి పాల్పడిన కొడవలూరు ఏఈ ముక్తార్ భాషను జిల్లా కలెక్టర్ కార్యాలయం శనివారం సస్పెండ్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

వర్షం పడితే ఇదే పరిస్థితి

- కోవూరు పీఆర్ఎన్ ఉన్నత పాఠశాల ప్రాంగణం దుస్థితి
- ఎమ్మెల్యే గారూ.. మా పాఠశాల వైపు చూడరా

కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రభుత్వ పాఠశాలలకు ఆదేశాలు ఇస్తుంది. అయితే పలు ఉన్నత పాఠశాల ప్రాంగణాలు వర్షం పడితే చిత్తడి చిత్తడిగా మారి నీరు నిలిచిపోయి విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది. దీంతో వర్షం పడితే విద్యార్థుల పరిస్థితి ఇబ్బందిగా మారుతుంది. ఈ దుస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు నియోజకవర్గంకు మండల కేంద్రం అయిన కోవూరులోని పీఆర్ఎస్ బాలికోన్నత పాఠశాలలో నెలకొంది. ఈ పాఠశాలలో 800పైగా విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇదే ప్రాంగణంలో మూడు ఎస్సీ బాలికల వసతి గృహాలు, ఒక బీసీ వసతి గృహం ఉంది, ఇందులో 500 మందిపైగా విద్యార్థినులు ఉన్నారు. వర్షం పడితే ఈ వసతి గృహాల నుంచి పాఠశాలకు రావాలంటే వర్షపునీటిలో రావాల్సిన దుస్థితి. గతంలో ప్రభుత్వం ఈ ప్రాంగణంను ఉపాధి హామీ పథకం కింద లెవలింగ్ చేయాలని చూసినా అప్పట్లో మట్టి దొరకక ఈ పని చేయలేకపోయారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం అయినా విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంగణాన్ని వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ పాఠశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.

సోమేశ్వరస్వామి దేవస్థాన పునర్నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

సోమశిల (అనంతసాగరం) , సెప్టెంబరు 14, ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం సోమశిలలో పర్యటించారు. ఈ సందర్భం గా శ్రీసోమేశ్వం ్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాం తంలో 12 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులను స్వయంగా పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. మంత్రి ఆనం ఆలయ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని పనులు నాణ్యతతో సాగాలనానరు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివా రిని దర్శించుకున్న ఆనంకు ఆలయ పండితులు వేదాశీర్వచ నాలు అందించారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ విద్యాలయంలో ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ దాష్టికం

విద్యార్థిపై దాడి, తలకు గాయం

మర్రిపాడు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : నెల్లూరుజిల్లా మర్రిపాడు మండలం కృష్ణాపురంలోని జవహర్‌నవోదయ విద్యాలయంలో ఇన్‌చార్జ్ ప్రిన్స్ పాల్ పెత్తన స్వామి వికృతచేష్టలు, దాష్టికపర్వం బయటపడింది. క్రమశిక్షణ పేరుతో విద్యార్థుల ను వేధిస్తూ, వికృత చేష్టలకు పాల్పడుతు, వింతపో కడలకు పాల్పడుతున్నాడని ఆరోపణలున్నాయి. తాజాగా 6వ తరగతి చదువుతున్న పరకాయల మహేష్‌బాబు అనే విద్యార్థినిని విచక్షణా రహితంగా కొట్టి తీవ్రంగా గాయపరచడంతో తీవ్ర దుమారం రేకెత్తించింది. బాధిత విద్యార్థి తల్లిదండ్రులు, అధి కార వర్గాల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.

❖ అనంతసాగరం మండలం యాకర్లపాడు గ్రామానికి చెందిన మహేష్‌బాబు జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి ఇన్‌చార్జ్‌ప్రిన్స్‌పుల్‌గా ఉన్న తనను లెక్కచేయడం లేదని పెత్తనస్వామి మనసులో అపోహ ఏర్పడింది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి స్టడీ అవర్‌లో ఉన్న మహేష్ వాష్‌రూముకు వెళ్ళాడు. ఈ సమయంలో మహేష్‌ను వెంబడించిన ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ తాను వాష్‌రూముకు వెళ్ళి మహేష్‌బాబుమీద దౌర్జన్యంగా దాడి చేసి తనను గోడకు వేసి కొట్టడంతో సదరు విద్యార్థికి తీవ్రగాయమైంది. అయినా కనికరించని పెత్తనస్వామి మహేష్‌ను వాష్‌రూములోనే ఉంచి బయట నుంచి గడియపెట్టాడు. బాధతో కేకలు వేస్తున్న మహేష్‌ను గమనించిన ఉపాధ్యాయులు వెంటనే వాష్‌రూము తలుపులు తెరచి రక్తస్రావమవుతున్న విద్యార్థిని కారులో మర్రిపాడు పిహెచ్‌సికి తరలించారు. స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ ఈ విద్యార్థికి ప్రథమచికిత్స నిర్వహించారు. ఈ సమాచారం బాధిత విద్యార్థి తల్లిదండ్రులకు , విద్యాలయంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో ఆదివారం పెద్దసంఖ్యలో కృష్ణాపురం చేరుకున్నారు. ఈసంఘటనపై ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్‌ను నిలదీశారు. అతని వైఖరికి నిరసనగా విద్యాలయ పరిపాలనా కార్యాలయం ముందు విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసులు కృష్ణాపురంలోని విద్యాలయానికి చేరుకొని విచారణ జరిపారు. నిరసన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులతోను , ఎవిఎస్ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షుడు హేమంత్‌రెడ్డితో చర్చలు జరిపి నిరసన కార్యక్రమాన్ని విరమింపచేశారు.

ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధం అందరి బాధ్యత

- అధికారుల ఉదాసీన వైఖరితో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల విచ్చలవిడి వినియోగం
- ఆందోళన కలిగించే స్థాయిలో నెల్లూరులో విపరీత వాడకం
- ఏసీ కూరగాయాల మార్కెట్లో కనిపించని గుడ్డ సంచులు
- అన్నీ తక్కువ మైక్రాన్ కలిగిన ప్లాస్టిక్ కవర్లే

నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త నెల్లూరులో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం పెరిగిపోతోంది. నగరంలో ఏ చోట చూసినా, ఏ షాపు నుంచి ప్రజలు బయటకి వస్తున్నా చేతిలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులే దర్శనమిస్తున్నాయి. వీటి వినియోగం ఆందోళన కలిగించే స్థాయికి చేరుకుంది. పర్యావరణ పరిరక్షణ కోసం గుడ్డ సంచుల వాడకాన్ని అలవర్చుకుందాం అన్న ఆలోచనను ప్రజలు ఎప్పుడో మరిచిపోయారు. చేతుల నిండా ప్లాస్టిక్ సంచులు కనిపిస్తే, పంట కాలువలు, మురుగు నీటి కాలువలు నిండా ప్లాస్టిక్ వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. వీటి వినియోగంపై ప్రజలను చైతన్యం చేసే నాయకులు, అధికారులు కరువయ్యారు. ఎప్పుడో తమకు తోచినప్పుడు తప్ప, నగర పాలక సంస్థ అధికారులు కూడా వీటి నిషేధంపై దృష్టి సారించని పరిస్థితులు నెలకొన్నాయి. మద్రాస్ బస్టాండ్, ఏసీ కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ఉన్న మార్కెటింగ్ శాఖ తమ కార్యాలయం వద్ద గతంలో గుడ్డ సంచుల ఏటీఎం మిషన్ ఏర్పాటు చేసి, కొన్ని రోజుల పాటు కొనసాగించింది. ఆ మిషన్ కాస్త మూలన పడడంతో ఆ శాఖ కూడా మిన్నకుండిపోయింది. ఇకపోతే పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన శాఖ, కాలుష్య నియంత్రణ మండలి శాఖ, ఆ శాఖ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసుల వినియోగాన్ని అరికట్టి, ప్రజలను ఆ దిశగా చైతన్యం చేయాల్సి ఉన్నా, ఆ పరిస్థితులు నెల్లూరు నగరంలో ఎక్కడా కనిపించవు. ఆ శాఖాధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. 500 మైక్రాన్ల మందం కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులను ప్రభుత్వం నిషేధించింది. కానీ ఆ దిశగా సంబంధిత శాఖాధికారులు ఎవరు, పర్యవేక్షణ కొనసాగించని పరిస్థితులు గోచరిస్తున్నాయి. దీంతో మురుగు నీటి కాలువలు, పంట కాలువల నిండా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసుల వ్యర్థాలే నిండుకుంటున్నాయి. వీటి వినియోగం పర్యావరణానికి పెనుముప్పుగా పరిణమించింది. కాలువలలో అధికంగా చేరుతున్న వ్యర్థాలతో మురుగునీరు ముందుకు కలదకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది, ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ఈ వ్యర్థాలు మానవ మనుగడను ప్రశ్నించే స్థాయికి చేరుకున్నాయి. పాలకుల ఉదాసీన వైఖరి ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల అధిక వినియోగానికి ఆజ్యం పోస్తోంది. ముఖ్యంగా చిన్న బజార్, స్టోన్ హౌస్ పేట, ఏసీ కూరగాయాల మార్కెట్ తదితర ప్రాంతాలు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు నిలయాలుగా మారాయి. వీటి నిషేధంపై ప్రజలను చైతన్యం చేయకపోతే భవిష్యత్తులో మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. పాలకులు ప్లాస్టిక్ సంచుల నిషేధంపై ప్రజలను చైతన్యం చేసి గుడ్డ సంచుల వాడకం, వినియోగం పెరిగేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని నగర ప్రజలు కోరుతున్నారు.

నేటి నుండి ఎస్‌జిఎఫ్ క్రీడల ఎంపికలు

బుచ్చి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త జిల్లాలో 14 సంవత్సరాలు,17 సంవత్సరాల బాలబాలికల ఎస్‌జిఎఫ్ క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయని జిల్లా క్రీడా సమైక్య కార్యదర్శి బి.వి రమణయ్య తెలిపారు. అర్హత కలిగిన క్రీడా ప్రతిభ కలి గిన క్రీడా కారులందరు పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ క్రీడలు ఎప్పుడు ఎక్కడ జరుతాయి. అనే విషయాన్ని ఈ క్రింద షెడ్యూలలో తెలియ జేస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 15 వ తేది నెట్‌బాల్,బీచ్‌వాలీబాల్ బుచ్చిరెడ్డిపాళెం ప్రబుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం నందు,పెన్సింగ్ బుచ్చిరెడ్డిపాళెంలోని రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు షూటింగ్ గూడూరు నందు, టెన్నిస్ జడ్‌పి హై స్కూల్ కావలి నందు, వెయిట్ లిఫ్టింగ్ ,బాక్సింగ్, జూడో ఏసి సుబ్బారెడ్డి స్టేడియం నెల్లూరు నందు జరగ నున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9490230435,9492936165 పోన్ చేయాలని అన్నారు.

మద్యం మత్తులో వ్యక్తిపై కత్తితో దాడి

నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: మద్యం మత్తులో ఒక యువకుడి పై అతని స్నేహితుడు కత్తితో దాడి చేసిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిప్పో కూడలి వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే నిప్పో సెంటర్‌కు చెందిన శివాజి, వేదయపాలెం కు చెందిన రాము ఇద్దరు స్నేహితులు. శుక్రవారం అర్ధరాత్రి నిప్పు సెంటర్ వద్ద ఉన్న శివాజీ దగ్గరకు రాము వచ్చాడు. అప్పటికే ఇద్దరు మద్యం మత్తులో ఉన్నారు. వాళ్లు శివాజీ పలువురికి నగదు బాకీ పడి ఉండగా దాని గురించి రాము వాదన ప్రారంభించాడు. ఇది కాస్త ఇద్దరం మధ్య కొట్లాటకు దారితీసింది. వెంటనే తన వద్దన కత్తితో శివాజీని రాము పొడిచాడు. సంఘటన సమాచారం అందుకున్న వేదయపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడ్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

వైసిపి మైనారిటీ విభాగం నగర అధ్యక్షులు అబ్దుల్ మస్తాన్‌ని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త నెల్లూరు 42 డివిజన్ కుద్దుస్ నగర్‌లో వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియో జకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకుంటున్న వైసిపి మైనారిటీ విభాగం నగర అధ్యక్షులు అబ్దుల్ మస్తాన్‌ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మస్తాన్ ఆరోగ్య పరిస్థితిని గురించి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని అన్ని విధాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అబ్దుల్ మస్తాన్ కు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అబ్దుల్ మస్తాన్, త్వరగా కోలుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ సిద్దిక్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, నగర యువజన విభాగం అధ్యక్షులు యస్దాని, మైనార్టీ నాయకులు జియా, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వం

- ఈనెల 18న ఛలో విజయవాడకి నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం పిలుపు

తోటపల్లిగూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త మహిళలకు ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన రాష్ట్రం లోని 13,00,000 లక్షల ఆటో డ్రైవర్లందరికి సంవత్సరానికి రూ.15వేలు ఆర్థిక సహాయం ఇస్తానని చెప్పిన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నేడు మాట మార్చి ఆటో యజమానులకు మాత్రమే వాహన మిత్ర పథకం అమలు చేయడం సరైంది కాదని ఆటో యజమానులతో పాటు లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌కి వాహన మిత్ర ఆమలు చేయాలని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.సురేష్, మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ రోజు రోజుకి పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు, కరెంటుఛార్జీలు, ఆటో స్పేర్ పార్ట్స్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఆటో క్యాబ్, డ్రైవర్లకు సంవత్సరానికి 25 వేలు రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. సాధికారిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సీఎన్‌జీ గ్యాస్ సబ్సిడితో అందించాలని, వేలాది రూపాయలు జరిమానాలు విధించే జీవో నెంబరు 21, రద్దు చేయాలని ఆటో యూనియన్ నాయకుల ప్రభుత్వానికి సూచించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ప్రకటించిన వాహన మిత్ర పథకం అమలులో పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని, 300 యూనిట్లు, ఐటీ రిటర్న్స్ 1,000 చదరపు అడుగుల ఇల్లు ఉంటే వాహన మిత్రకు అనర్హులని ప్రకటించడం సరైంది కాదని వెంటనే ఆంక్షలు ఎత్తి వేసి లైసెన్సు కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు వాహన మిత్ర అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ సమస్యల పరిష్కారానికై ఈనెల 18వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాలు నుండి పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి గాలికుంటువ్యాధి టీకాల కార్యక్రమం

- పశువైద్యాధికారి డా॥ సుధాకర్

వలేటివారిపాలెం సెప్టెంబరు 14, ప్రభాతవార్త. మండలంలో ఈ నెల 15వ తేదీ అనగా సోమవారం నుంచి అక్టోబరు 15వ తేదీ వరకు పశుసంవర్ధకశాఖ సహాయసంచాలకులు డా॥ చెన్నకేశవులు ఆధ్వర్యంలో పశువులుకు గాలి కుంటువ్యాధి నివారణ నిమిత్తం టీకాలు వేయనున్నట్లు పోకూరు పశువైద్యాధికారి డా॥ సుధాకర్ తెలిపారు.ఇందుకోసం రెండు వైద్యబృందాలను ఏరాటు చేసినట్లు ఆయన వివరించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. నాలుగు నెలలు వయస్సు పైబడిన ఆవులు,గేదెలకు ఈ వ్యాక్సిన్‌ను తమ సిబ్బంది రైతుల ఇళ్లవద్దనే ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇందుకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ నెల 15న వలేటివారిపాలెం,16న పోకూరు,17న బడేవారిపాలెం,18న చుండి,19న అత్తంటివారిపాలెం,22న అయ్యవారిపల్లె,23న శాఖవరం,25న పోలినేనిచెరువు, 26న నూకవరం,27న కాకుటూరు,29న అంకభూపాలపురం,అక్టోబరు 1న శింగమనేనిపల్లె,3న పోలినేనిపాలెం, కొండారెడ్డిపాలెం,కాకుటూరు,6న ఉప్పలపాడు,నలదలపూరు,9న కొండసముద్రం,కలవళ్ల,13న కూనిపాలెం గ్రామాలలో పశువులకు టీకాలు వేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

17న మండల సర్వసభ్యసమావేశం

వలేటివారిపాలెం సెప్టెంబరు 14, ప్రభాతవార్త, ఈ నెల 17వ తేదీన వలేటివారిపాలెం మండల పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహస్తున్నారు. స్థానిక ఎంపీపీ మౌనిక అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులంతా పూర్తిసమాచారంతో హాజరుకావాలని ఎంపీడీవో నరేంద్రదేవ్ తెలిపారు.మద్యాహ్నం 3గం॥లకు సంబందిత జెడ్పీటీసీ,ఎంపీటీసీలు,సర్పంచ్‌లులతోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యే ఈ సమావేశంలో పలు అభివృద్ధిపనులుపై వివిధశాఖలతో సమీక్షిం చనున్నట్లు ఆయన వివరించారు.

వింత శబ్దాలతో ఉలిక్కి పడ్డ కావలి పట్టణ ప్రజలు

కావలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: కావలి పట్టణంలో వింత శబ్దాలతో ప్రజలు ఒక సరిగా ఉలిక్కి పడ్డారు భూకంపమా,బాంబ్ బ్లాస్ట్ అర్థం కాక పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో ఆ ప్రాంత ప్రజలు ఒకసారి ఉలిక్కిపడడం జరిగింది ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల 20 నిమిషాల సమయం లో ఒక్కసారిగా పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి రోడ్లపైకి వచ్చిఆరా తీయడం మొదలుపెట్టారు.ముందస్తు సమాచారం ఇవ్వకుండా చేపట్టిన చర్యలకు ఒక్కసారిగా కావలి పట్టణం ప్రజలు భయాందోళనకు గురయ్యారు.కావలి పట్టణంలోని ముసునూరు కు ఆనుకొని ఉన్నా టీచర్స్ కాలనీ, తూర్పు పక్కన, కూతవేటు దూరంలో ఉన్న తాళ్లపాలెం చెరువు వద్ద ఓ ఎన్ జి సి ఆయిల్ టెస్టింగ్ పేరుతో 3 కిలోమీటర్ల లోతుల్లో స్కానింగ్ చెయ్యగలిగి,100 అడుగు బ్లాస్ట్ సామర్థం తో కలిగిన భారీ పరికరాలను తీసుకొని వచ్చి బోర్లను వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే ఈ శబ్దాలు ఒక్కసారిగా ఇంట్లో ఏదో సిలిండర్ పేలిన శబ్దం లాగను భూకంపం వచ్చిన శబ్దం లాగా ను వినిపించడంతో కావలి పట్టణ ప్రజలు చుట్టుపక్కల నివాసంలో ఉంటున్న ప్రజలు గందరగోళానికి గురయ్యారు విషయం కావలి మొత్తం పాకడంతో కావలి రూరల్ పోలీస్ స్టేషన్ కు చేరే శబ్దాలు పోలీస్ యంత్రాంగంలో గుబులు పుట్టించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.ఇలాంటి చర్యలు తీసుకునేటప్పుడు అధికారులు ముందస్తు సమాచారం తెలియజేసి ఉంటే ఈ కన్స్ట్రక్షన్ ఉండేది కాదని ఆ ప్రాంత ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆరు నెలల నుండి ఈ కార్యక్రమం చేపడుతున్నప్పటికీ అధికారులు,పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం కావలి పట్టణానికి శాపంగా మారిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓఎన్జిసి సంస్థ చేపట్టిన తవ్వకాలువనే ఈ శబ్దాలు రావడం జరిగిందని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆ సంస్థ ప్రతినిధులు తెలియజేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

రెడ్ క్రాస్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం

కావలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: చాగణం లలితమ్మ, భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్యశాల సహకారంతో కావలి రెడ్ క్రాస్ నందు ఆదివారం మేజింగ్ ట్రస్టి గౌరీశంకర్ పర్యవేక్షణలో భారీ స్థాయిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరంలో కావలి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది సందర్భంగా వైద్యశాల పిఆర్ఓ కృష్ణ, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ హరినాథ్ రెడ్డి లుమాట్లాడారు ఈ వైద్య శిబిరం నందు 250 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 60 మందికి కంటి అద్దాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలియ జేశారు 50 మందికి కంటి ఆపరేషన్ల అవసరమని తెలియజేశారు చాగణం లలితమ్మ, భాస్కర్ రావు ట్రస్ట్ సేవలను కొనియాడారు

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే

గుడ్లూరు (కందుకూరు),సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొ న్నారు.గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం గ్రా మంలో శనివారం ఉదయం రూ.14.67 లక్షల తో నిర్మించిన సి సి రోడ్లను ప్రారంభ కార్యక్రమంలో మరియు గుడ్లూరు పంచాయితీలో రూ.50 లక్షల నిధులతో ఇంటర్నల్ సిసి రోడ్లు మెయిన్ రోడ్డు సైడ్ కాలువ పనులకు శాసనసభ్యులు ఇం టూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని,ఎమ్‌జిఎన్ఆర్‌జిఈఎస్ నిధులతో కందుకూరు నియోజకవర్గంలో మొదటి దశలోనే రూ.17 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని వివరించారు.బసిరెడ్డపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు లబ్ధిదారులు బోయిన పరిశుద్ధం,పాతపాటి ధనమ్మలకు సీఎం సహాయనిధి కింద రూ. 1.14 లక్షల చెక్కులను గ్రామస్తుల సమక్షంలో ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా పని చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆశించారు.గత ఎన్నికల్లో గుడ్లూరు ప్రజలు తనను మెజారిటీతో గెలిపించారని గుర్తుచేసుకున్న ఆయన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన కొనసాగి స్తానని చెప్పారు.గుడ్లూరు పంచాయతీ లో జరిగే అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.కందుకూరు నియోజకవర్గం త్వరలో పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందబోతోందని,రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు రాబోతున్నాయని,వాటి ద్వారా వచ్చే ప్రతిఫలాలు మొదటిగా గుడ్లూరు మండల ప్రజలకు దక్కుతాయని ఎమ్మెల్యే తెలిపారు.గుడ్లూరు మండల కేంద్రంలో శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పూలమాలవేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయభాస్కర్,ఎంపీడీవో వెంకటేశ్వర్లు,పంచాయతీరాజ్ డి.ఇ.చంద్రమౌళి,మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు కర్నాటి మల్లికార్జున రెడ్డి,డేవిడ్,ఉన్నం వెంకటేశ్వర్లు,నరాల మాలకొండ రెడ్డి,పువ్వాడి వేణు,రాపూరి వేణు,పాలకుర్తి శంకర్,చెన్నా రెడ్డి వరమ్మ,దామా వేంకటేశ్వర్లు,మేకపోతులు రాఘవులు,చండూరు ప్రసాద్,జొన్నలగడ్డ వరమ్మ,చిత్తారి మల్లికార్జున,మేకల మాల్యాద్రి,గద్దగుంట శీను పోలుగంగు కృష్ణ మరియు మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు మాశిలామణి చిరు సత్కారం

వింజమూరు, సెప్టెంబర్ 14, ప్రభా తవార్త వింజమూరు పట్టణంలో ఉన్న మాశిలామణి చిన్న పిల్లల వైద్యశాలను ఆదివారం ఎమ్మెల్యే కా కర్ల సురేష్ సందర్శించిన సందర్భంగా విశ్రాంత డీఎంఅండ్‌హెచ్ఓ కే.మాశిలామణి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు చిరుసత్కారం చేశారు. ఈ సందర్భంగా మాశిలామణి ఎమ్మె ల్యేతో ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విషయంపై చర్చించారు. నియోజకవర్గంలోనే అతి పెద్దదైన వింజమూరు ప్రభుత్వ వైద్యశాలకు అధునాతన పరికరాలను అందించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు నేపథ్యంలో ట్రామాకేర్ సెంటర్ ఉన్నట్లయితే ప్రమాద బాధ్యతలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వైరల్ జ్వరాలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆ దిశగా ప్రయత్నం చేయగలరని తెలిపారు. అలాగే చిన్న పిల్లలకు అవసరమైన ఎన్‌బీఎస్‌యు సౌకర్యాన్ని కల్పించినట్లయితే పురిటి బిడ్డలకు ఏదైనా అత్యవసర సేవ అవసరమైతే ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఉదయగిరి వింజమూరు వైద్యశాలలకు ప్రత్యేక అంబులెన్స్ వాహనాన్ని ఏర్పాటు చేయించగలరని తెలిపారు. ఆ వాహనం ద్వారా అత్యవసర సేవలు అందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అనంతరం రోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వైరల్ జ్వరాలు వస్తుందన్న పరిసర శుభ్రతను పాటించాలని అలాగే వ్యక్తిగత శుభ్రతను కూడా పాటిస్తూ తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన వింజమూరులో వైద్యాధికారి మాశిలామణి సుమారు 40 సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారిగా వైద్య సేవలు అందించి రిటైర్డ్ అయినప్పటికి తన స్వగ్రామంకు పోకుండా వింజమూరులోని నివాసం ఏర్పాటు చేసుకుని ప్రస్తుతం విశ్రాంత సమయంలో కూడా పేదలను మర్చిపోకుండా వైద్య సేవలు అందిస్తూ నెల్లూరు పట్టణంలోని కార్పొరేట్ వైద్యశాలల్లో పని చేస్తున్న స్పెషలిస్టు డాక్టర్లను వింజమూరుకు వారంకు ఒక్క రోజు పిలిపించి తక్కువ ఫీజులతో ఇక్కడ రోగులకు కార్పొరేట్ సేవలు అందించడం అభినందనీయమన్నారు. కిమ్స్ వైద్యశాల నుండి విచ్చేసిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు నాగరాజారావుతో ఎమ్మెల్యే సరదాగా పలు విషయాలపై చర్చించారు. మాశిలామణి వైద్యశాలలో చిన్నారులకు అవసరమైన సేవలు అందించే అధునాతన పరికరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం మాశిలామణి ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, చేబ్రోలు వసంతరావు, కోడూరు నాగిరెడ్డి, కటకం ప్రసన్న కుమార్, మంచాల శ్రీనివాసులు నాయుడు, సుదర్శన్‌రెడ్డి, ఏగినేని నాగేశ్వరరావు, కాకర్ల వెంకట్, మధురెడ్డి, ఎల్లాల రమణారెడ్డి, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

కరేడు రైతుల కన్నీటికి కూటమి ప్రభుత్వం కొట్టుకుపోతుంది

- బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్

ఉలవపాడు సెప్టెంబరు 14 ప్రభాత వార్త: రైతుల కంటతడి పట్టించిన ఏ ప్రభుత్వం నిలబడలేదని అదేవిధంగా ఖరీదు రైతుల కంట కన్నీళ్లు తెప్పిస్తున్న కూటమి ప్రభుత్వం కొట్టుకొని పోతుందని బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. ఆదివారం గ్రామంలో రైతులతో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కష్టకాలంలో ఉన్న రైతులను కలసి వాళ్ల కష్టాలకు ప్రభుత్వం పెడుతున్న బాధలకు వారు చేపడుతున్న పోరాటానికి సంఘీభావంగా మద్దతు తెలిపేందుకు కూడా స్వేచ్ఛ లేదని పోలీసు ఆక్ట్ పేరుతో ప్రభుత్వం రైతులని నిర్బంధం చేసిందని చివరికి హైకోర్టు అనుమతితో రైతులను కలిసి వారికి మద్దతుగా మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇందోసోలార్ కంపెనీకి పచ్చని భూములను విలువైన భూములను కట్టబెట్టేందుకు కోపం ఎన్నికలు ముందే సిద్ధపడిందని ఆయన ఆరోపించారు. టిడిపి పార్టీకి ఎలక్షన్ సమయంలో 40 కోట్లు ఎలక్షన్ పండుగ ఎన్నో టిడిపి పై ఆయన ఆరోపణలు చేశారు. అందుకనే రైతులతో సంబంధం లేకుండా వారి అనుమతి లేకుండా సమ్మతి లేకుండా భూములు లాక్కోటానికి ప్రభుత్వం జీవో విడుదల చేసిందని చెప్పుకొచ్చారు. కరేడు గ్రామంలోకి వస్తుంటే అడుగడుగునా పోలీసులు బందోబస్తు పహారా ఉందని రైతులను గ్రామస్తులను నిర్బంధించి ఎలాగైనా భూములు కాజేయాలని కోపటం ప్రభుత్వం చూస్తుందన్నారు. కరేడు భూపారాటంలో తమకు మద్దతుగా నిలబడాలని మా గ్రామానికి వచ్చి మా ఉద్యోగంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని తన ఇంటికి కర్రేడు గ్రామస్తులు మహిళలు రైతులు కోరినప్పుడే వాళ్లకి మాటిచ్చానని మీ భూ పోరాటంలో తన ప్రాణాలైనా ఇచ్చి మీ భూములు ఇందోసోల్ కి దక్కకుండా చూస్తానని ఈ సందర్భంగా ఆయన రైతులకు మాటిచ్చారు. ఇదేవిధంగా ప్రభుత్వం ముందుకెళ్తూ ఉంటే రైతులతో కలిసి గ్రామంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసు ఆంక్షలను కూడా చేదించి రైతులు గ్రామస్తులు బోడె రామచంద్ర యాదవ్ గ్రామ సభకు భారీగా తరలివచ్చారు. కరేడు గ్రామంలో అడుగుపెట్టిన రామచంద్ర యాదవ్ కు రైతులు గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. తొలుత కరేడ్ లోని పోలేరమ్మ రాళ్ల వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి వినాయక మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుంచి ఓరుగంటమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా సభ స్థలానికి వచ్చి గ్రామస్తులు రైతులు ఉద్దేశించి కరేడు భూ పోరాటంలో తన భాగస్వామ్యాన్ని ప్రత్యక్షంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు భరోసా కల్పించి మాట్లాడాలి.

నవోదయ ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్‌పై కలెక్టర్ కన్నెర్ర

- స్పందించిన నవోదయ విద్యాలయ సమితి - సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

మర్రిపాడు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కృష్ణాపురం జవహర్‌నవోదయ విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ పెత్తనస్వామి 6వ తరగతి విద్యార్థిపట్ల అమానుషంగా ప్రవర్తించి గాయపరచిన సంఘటనపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కన్నెర్ర చేశారు. విద్యాలయంలో చోటుచేసుకున్న సంఘటనపై సమగ్రమైన నివేదికను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ కమీషనర్‌కు అభిజిత్‌బీరాకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన నవోదయ హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ విచారణ చేపట్టి ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ పెత్తన స్వామిని సస్పెండ్ చేస్తూ కృష్ణాపురం నవోదయ విద్యాలయానికి ఫాక్స్ ద్వారా పంపారు. తొలిసారిగా బాధ్యతలు స్వీకరించిననెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లా కొరడా ఝుళిపించడంతో అధికారులు హడలెత్తుతున్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని, విశ్వకర్మ జయంతి కార్యక్రమాలను పార్టీ నేతలు, కార్యకర్తలు విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ మూలాపేట నేత పద్మావతి పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత బలోపేతంపై అనుసరించాల్సిన విధానాలను రూపొందించుకునేందుకు మూలాపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ పూర్వపు జనసంఘ్ సిద్ధాంతకర్త, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సెప్టెంబర్ 25వ తేదీన ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈసందర్భంగా పేదలు నివసించే ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేసేందుకు పార్టీ నేతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు మిడతల రమేష్, యశ్వంత్ సింగ్, సృజన, ఏవీ సుబ్బయ్య, మనో, శ్రావ్య, వీర రాఘవులు, చంద్ర, టి.శ్రీనివాసులు, కే.శివకుమార్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు.

ఘనంగా గ్రంథాలయ ఉద్యమ పితామహుడు జయంతి

కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ ఉద్యమ పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడు చిత్రపటానికి కోవూరు గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆ మహనీయుడు గ్రంథాలయ ఉద్యమానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , గ్రంథాలయ పాఠకులు ఉన్నారు.

మహిళా సంరక్షణ కార్యదర్శి ఆత్మహత్య

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నెల్లూరు నగరంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని కొండాయపాలెం ప్రాంతానికి చెందిన ఎం. పద్మ ప్రియ దర్శిని (29) నగరంలోని వికలాంగుల కాలనీ సచివాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. కొండపాలెం నుంచి తమ నివాసంలో తల్లిదండ్రులు సోదరితో కలిసి ఆమె నివసిస్తున్నారు. శుక్రవారం కుటుంబ సభ్యులు అనారోగ్యంతో ఉన్న బంధువులను పరామర్శించేందుకు వెళ్లారు. తిరిగి ఇంటికి రాగా ఫ్యాన్ కు ఉరి వేసుకుని ప్రియదర్శిని మృతి చెంది ఉండడాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న వేదాయపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే విధి నిర్వహణలో ఎంత చురుగ్గా ఉండే ప్రియదర్శిని మృతికి పూర్తి కారణాలు తెలియరాలేదని, దర్యాప్తు చేస్తున్నట్లు వేదయపాలెం సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

బోరు మరమ్మత్తులకు గురి అయి అంత్యక్రియలు కు అవస్థలు

బిట్రగుంట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: బోగోలు మేజర్ పంచాయతీ లోని హిందూ స్మశాన వాటికలో నీటికి ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోగోలు చెరువు దగ్గర ఉన్న స్మశానవాటికలో బోరింగ్ చెడిపోయి పాడుబడి పోవడంతో ఇటువంటి కష్టాలు తప్పడం లేదు. కర్మక్రతువులు చేసిన వారు స్నానానికి, వచ్చిన వారు కాళ్ళు కడుక్కోను బోరింగ్ పనిచేయక పోయే సరికి వాటర్ క్యాన్లు కొనుగోలు చేసి తీసుకు వచ్చి నీటిని ఉపయోగిస్తున్నారు. కావున రాబోవు రోజుల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు ఈ సమస్యని త్వరితగతిన పరిష్కరించ వలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సింహాద్రి రావుకు ఉత్తమ జాతీయ సేవా పురస్కారం

బిట్రగుంట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకు పల్నాడు జిల్లా చిలకలూరి పేటలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శనివారం జయ జయ సాయిట్రస్ట్ చైర్మన్ బాలాజి చేతులమీదుగా ఉత్తమ జాతీయ ప్రజా సేవా రత్న అవార్డు ప్రదానం చేయటం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ జాతీయ స్థాయి పురస్కారం లబించి నందుకు సంతోషంగా ఉందని 2025 సెప్టంబరు నాటికి 500 వ అవార్డ్ అందుకున్నానని నేను సేవ చేయటకు వెన్నంటి ఉండి నాకు ప్రోత్సాహం ఇచ్చిన నా సతీమణి కట్టిపల్లి భవానికి ఈ 500 వ అవార్డ్ అంకిత మిస్తున్నా నన్నారు సమాజ సేవలో మరింత బాధ్యతగా పనిచేసి ఎక్కువ మంది అభాగ్యులకు ఆశ్రయం కల్పిస్తానని తెలిపారు

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ పొంగళ్ళు

జలదంకి, సెప్టంబర్14, ప్రభాతవార్తః మండలకేంద్రమైన జలదంకిలో గ్రామదేవత పోలేరమ్మ పొంగళ్ళు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక వడ్డెరరాజులు తమ ఆరాధ్యదేవత పోలేరమ్మకు ప్రతిఏడాదిపొంగళ్ళు పెట్టడం ఆనవాయితి. ఆక్రమంలో ఆదివారం సాంప్రదాయబద్దంగ అమ్మవారికి చేయవలసిన తంతు పూర్తిచేసిన అనంతరం మహిళలు, యువకులు, పిల్ల, పెద్ద వెంటరాగ అందరు ఊరేగింపుగబయలుదేరారు. గణాచారుల చిందులు, తప్టెట్లమోతలు, డిజెసౌండ్స్ మధ్య సందడిగ పెద్దచెరువు సమీపానవున్న పోలేరమ్మతల్లి గుడికి చేరుకున్నారు. పొంగళ్ళుపెట్టి అమ్మవారికి నైవేద్యాలు చెల్లించారు. మొక్కులు తీర్చుకున్నారు. చల్లంగచూడుతల్లని వేడుకున్నారు. ఈసందర్భంగ గుడి ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

జలదంకిలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

జలదంకి, సెప్టంబర్14, ప్రభాతవార్తః మండలకేంద్రమైన జలదంకిలో ఆదివారం ఉచిత నేత్రవైద్యశిభిరం నిర్వహించారు. చాగణం లతితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ పెళ్ళకూరువారిచే చేపట్టినఈశిభిరం శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటిఆసుపత్రి తిరుపతి, మరియు అందత్వనివారణ సంస్థ నెల్లూరు వారు సహకారమందించారు. స్తానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉచితకంటి వైద్యశిభిరానికి విశేష స్పందన కనిపించింది. రోగులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. 250మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 75మంది రోగులకు కంటి అద్దాలు పంపిణిచేశారు. 25మందికి ఆపరేషన్ అవసరమని నిర్ణయించారు. ఈసందర్భంగ మేనేజింగ్‌ట్రస్టి చాగణం గౌరిశంకర్, సిఈఇ శీతారాంనాయుడులు విలేఖర్లతో వివారాలు వెల్లడించారు. ఆరోగ్యసమస్యలకు సీనియర్‌వైద్యనిపుణులు అనుభవంగల స్పెషలిస్ట్ డాక్టర్ల ఆద్వర్యంలో పరీక్షలు నిర్వహించి తగు సలహాలు, సూచనలు ఇవ్వడంజరిగింద న్నారు. నెల్లూరు, తిరుపతి జిల్లాలలోని ప్రతి మండలకేంద్రాలలో ఉచితనేత్రవైద్యశిభిరాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని కావున కంటి సమస్యలతో బాదపడేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ఎఒ గల్లా కృష్ణ, అనవింద్ నేత్రాలయ సిబ్బంది జీవన్ తదితరులు పాల్గొనగ, సిపిఎం నేతలు రావి మాల్యాద్రి, మేలంగి ఆంతోనిలు తమ సహకారం అందించారు. మద్యాహ్నంవేళ రోగులకు భోజనవసతి కల్పించారు.

దోమల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

కావలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: కావలి పట్టణంలోని బి.పి.ఎస్. సెంటర్ వద్ద కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం దోమలు, వ్యాప్తిచేయు వ్యాధులు, దోమల నిర్మూలన చర్యలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యుల, పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ విచ్చేసి కీటక జనిత వ్యాధులు, నివారణ మార్గాలు అను కరపత్రాలను ఆవిష్కరించి పట్టణ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్, తోట వెంకటేశ్వర్ల మాట్లాడారు రాబోయేది వర్ష కాలం, శీతాకాలాలని, కీటక జాతికి చెందిన దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు (జపనీస్ ఎన్సఫలైటీస్), బోద(ఫైలేరియాసిస్) వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు, దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత పాశుపతాస్త్రం లాంటిదని ఇంటి లోపల మరియు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు. అదేవిధంగా దోమలు కుట్టకుండా దోమతెరలు, వేపాకు పొగ, దోమలు చంపే బ్యాట్లు వాడవలెనని, ఎయిర్ కూలర్స్, పూల కుండీలలో నీటి నిల్వ లేకుండా కనీసం వారానికి ఒకసారి శుభ్రం చేసి ఆరబెట్టి, డ్రైడే పాటించాలన్నారు. కావున మన ఆరోగ్యం మన చేతుల్లో ఉన్నదని, ఇప్పటికే కురిసిన వర్షాల వలన చాలామంది ప్రజలు జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి తదితర వ్యాధులతో వైద్యశాలల చుట్టూ తిరుగుతున్నారని అటువంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక కోశాధికారి టి. సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు. నారాయణ, శ్రీకర్ల. వెంకయ్య, ఎస్.కె. ఖాదర్ భాషా, సి. కల్లయ్య, కార్యదర్శి సి. శారద, యు.టి.ఎఫ్. మాజి జిల్లా కార్యదర్శి పొన్నగంటి. మాధవ, జెవివి సీనియర్ నాయకులు బి.కృష్ణా రెడ్డి వితదితరులు పాల్గొన్నారు.

టెలిస్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

కావలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: పులివర్తి రాఘవ నాయుడు ,వెంకటసుబ్బ మ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నె ల్లూరు జిల్లా టెన్నిస్ డబుల్ టోర్నమెంట్ జవహర్ భారతి, విట్స్ కళాశాలల క్రీడా ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది ఈ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి ఆది వారం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ టోర్నమెంట్లో 50 సంవత్స రాలు పైబడిన విభాగంలో విన్నర్స్ గా ప్రసాద్‌రెడ్డి, వంశి రన్నర్స్ గా నిలిచారు నెల్లూరుకు చెందిన శివకుమార్ రెడ్డి మరియు చక్రిలు 40 సంవత్సరాల విభా గంలో నెలూ రుకు చెందిన నికేష్ నితిన్ విన్నర్స్ గాను రన్నర్స్ గా శ్రీనివాసులు రెడ్డి రాంబాబు 40 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో విన్నర్స్ గా మణికంఠ జగదీష్లు రన్నర్స్ గా లిఖిత్ రెడ్డి మరియు గిరీలు నిలి చారని పులివర్తి భాస్కర రావు ఆర్గనైజింగ్ సెక్రటర తెలియజేశారు.

గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం

కావలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమర యోధులు, పత్రికా రచయిత, సాహితీకారులు మరియు గ్రంథాలయోద్యమకారులు స్వర్గీయ గాడిచర్ల హరిసర్వోత్తమ రావు142 వ జయంతి కార్యక్రమం కావలి శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గాడిచర్ల సర్వోత్తమరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమానికి శాఖా గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు తెలుగు జాతికి బహుముఖ సేవలుఅందించాతన్నారు. ఆంగ్ల పదం ఎడిటరుకు సంపాదకుడు అనే తెలుగు పదాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి అన్నారు, 1883 సెప్టెంబరు 14 న కర్నూలులో భాగీరథీ బాయి, వెంకటరావు దంపతులకు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు జన్మించారన్నారు. ప్రకాశం పంతులు ప్రారంభించిన స్వరాజ్య అనే తెలుగు పత్రిక కు సహసంపదకుడిగా చేరారన్నారు. ఆయన ఆంధ్రులలో ప్రప్రథమ రాజకీయ ఖైదీ అయ్యాడు. 1930 నుండి రాజకీయ కార్యక్రమాలు తగ్గించుకుంటూ, తనకెంతో ప్రీతిపాత్రమైన గ్రంథాల యోద్యమం వైపు దృష్టి మరల్చారన్నారు. ఆంధ్ర గ్రంథాలయ సంస్థకు 1934 నుండి జీవితాంతం అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. గ్రంథాలయ కార్యకర్తలకు, వయోజన విద్యా ఉపాధ్యాయులకు ఉపయోగపడే పుస్తకాలు రచించి వారికి శిక్షణా శిబిరాలు నిర్వహించారన్నారు. 1960 ఫిబ్రవరి 29 న గాడిచర్ల సర్వోత్తమరావు మరణించడం జరిగిందన్నారు తదుపరి చదవటం మాకిష్టం కార్యక్రమం లో పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. అనంతరం పిల్లలతో నీతి కథలు సొంతంగా చెప్పించటం మరియు చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొమ్మల కోటేశ్వరి, ఎస్. సునీత, సబ్ జైలు కానిస్టేబుల్ బి. చలపతిరావు మరియు యూట్యూబర్ కె. రమణ, గుంటి అశోక్ పాఠకులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

రుద్రకోటలో ఆది వారాహి అమ్మవారి యాగం

కావలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: కావలి రూరల్ మండలం, రుద్రకోట సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానం నందు శ్రీ ఆది వారాహి అమ్మవారి యాగము సోమవారం నిర్వహిస్తున్నట్లు తిరుచానూరు శ్రీ ఆదివారాహి శక్తి టెంపుల్ ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త కార్యనిర్వాహకులు శ్రీ మహారుద్ర వారాహి స్వామి తెలియజేశారు. కావలి ఎస్ ర్ పార్కులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ మహారుద్ర వారాహి స్వామి మాట్లాడారు విశ్వవసు నామ సంవత్సరం, భాద్రపద మాసం, వర్ష ఋతువు, దక్షిణాయనం, బహుళ నవమి, సోమవారం ఈ యాగం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు జరుగుతుందని తెలియజేశారు. ఆర్థిక, ఆరోగ్య, శత్రు, భూ సంబంధిత సమస్యల నిర్వర్తితోపాటు సకల ఐశ్వర్య ప్రాప్తి కోసం ఈ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే వారాహి అమ్మవారు వెంటనే తీర్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలియజేశారు. ఈ యాగంలో పాల్గొనాలనుకునే భక్తులు 511 రూపాయలు యాగ ప్రవేశ విరాళం చెల్లించి, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. అయ్యప్ప స్వామి ఆలయం వద్ద సోమవారం కూడా యాగ ప్రవేశానికి పేర్లు నమోదు చేయబడునని తెలియజేశారు భక్తులందరూ ఈ యాగంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డులో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం ఈ నెల 17వ తేది నుంచి అక్టోబర్ 2వ తేది వరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షోత్సవాల కార్యక్రమాలపై బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు కాసా శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేసేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. జీఎస్టీ సవరణతో దేశంలోని సామాన్యులపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ పన్నుభారం తగ్గించారన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల బీజేపీ ఇన్‌చార్జి డి. ప్రసాద్, మండల బీజేపీ అధ్యక్షుడు పోలిశెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు టి. బ్రహ్మేంద్ర, కె. మురళి, కె. శివకుమార్, బాలకృష్ణ, జిల్లా బీసీ మోర్చా నాయకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నాగేంద్ర, శివయ్య, వెంకటేశ్వర్లు, బుజ్జయ్య, శశి కిరణ్, తదితరులు ఉన్నారు.

పాదయాత్ర బృందానికి పచ్చిపాల దంపతులు వితరణ

కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : కోవూరు నుంచి తిరుమలకు పాదయాత్రగా బయలుదేరిన శ్రీవారి సేన భక్త బృందం సభ్యులు 150 మందికి ఆదివారం వెంగమాంబపురం గ్రామంలో కోవూరుకు చెందిన పచ్చిపాల శ్రీనివాసులురెడ్డి, కమలమ్మ దంపతులు మంచి భోజనం వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులకు పాదయాత్రికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ తిరుమల వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు ఎల్లవేళలా మీ కుటుంబానికి ఉండాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మొలకల శ్రీధర్‌రెడ్డి, దండి రమేష్, పునుగుంట రామకృష్ణారెడ్డి, హజరత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మండల పరిషత్ కార్యాలయంకు చేరుకున్న అక్షరాంధ్ర పుస్తకాలు

కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ కార్యాలయానికి అక్షరాంధ్ర పుస్తకాలు ఆదివారం చేరుకున్నాయి. ఈ నెలలోనే ఈ అక్షరాంధ్ర కార్యక్రమానికి సంబంధించి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే కార్యక్రమానికి ఇది వరకే ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళిక కూడా రూపొందించారు. అక్షర వలంటీర్ల సహకారంతో ప్రబుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ హాల్లు, తదితర ప్రాంతాల్లో ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి 7 గంటల మధ్య నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం కలిగించేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. దీనికి సంబంధించి అక్షరాంధ్ర పుస్తకాలు కార్యాలయానికి చేరుకున్నాయి.

ఎప్పటికి మారుతారు మీరు..?

కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానితులుగా , కేడీలుగా, రౌడీలుగా రికార్డుకెక్కిన వారికి ఆదివారం జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారితేనే మీ బతుకులు బాగుపడతాయని, మారకపోతే మీ పరిస్థితి ఇంతేనని ఈ సందర్భంగా ఆయన వారికి హితబోధ చేశారు. సమాజంలో గౌరవంగా బతికేలా మీరు మారాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు.

కండలేరులో 45.750 టీయంసీల నీటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు), సెప్టంబరు14 ప్రభా తవార్త మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయం నాటికి జళాశయంలో 45 750 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనీ ల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జళాశయంలోకి 9800 క్యూసె క్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1540 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ స్లూయి స్ ద్వారా 100 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1680 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

జెమ్స్ పాఠశాలలో విజయవంతంగా హింది ప్రచార సభ పరిక్షలు

రాపూరు, సెప్టంబరు14ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో హింది ప్రచార సభ పరిక్షలు (ప్రారిచయ, ప్రాధమిక, మాధ్యమిక, రాష్ట్ర)పరిక్షలు ఆదివారం జరిగాయి. ఈ పరిక్షలలో 100 మందికి పైగా విద్యార్థులు దక్షిణ భారత హింది ప్రచార సభ..ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ పరిక్షలను విజయవంతంగా వ్రాసారు. ఈ సందర్భంగా ఈ పరిక్షలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన జెమ్స్ పాఠశాల పౌండర్ కేతా జనార్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డిలను విద్యార్థుల తల్లితండ్రులు, దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్రప్రదేశ్ వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది వున్నారు.

ఘనంగా గాడిచర్ల హరి సర్వోత్తమ రావు జయంతీ వేడుకలు

రాపూరు, సెప్టంబరు14ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ గ్రంధాలయంలో ఆదివారం గ్రంధాలయ పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమ రావు జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి అం జయ్య హరి సర్వోత్తమ రావు చిత్ర పఠానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం గ్రంధాలయాల ఏర్పాటకు హరి సర్వోత్తమ రావు చేసి న కృషిని ఆయన కోనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సహాయకుడు వెంకటేశ్వర్లు, పలవురు పాఠకులు వున్నారు.

ఎర్టిగా కారు ఢీ కోని ఆవు మృతి

సిద్ధవరం(రాపూరు), సెప్టంబరు14ప్రభాతవార్త మండలంలోని సిద్ధవరం గ్రామ సమీపంలో జాతియ రహదారి 565పై ఆదివారం సాయంత్రం ఎర్టిగా కారు ఢీకోని ఒక ఆవు మృతి చెందింది. కడప జిల్లా పోరుమామిళ్ళ నుండి తిరుపతి వెలుతున్న కారు వేగంగా రోడ్డును దాటుతున్న అవును ఢీ కోనడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. కారులో వున్న ఎయిర్ బెలూన్‌లు తెరుచుకోవడంతో కారులో వున్న వారికి ప్రమాదం తప్పినప్పటికి కారు పూర్తిగా డ్యామెజి అయ్యింది.



భక్తి శ్రద్ధలతో గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లి నెల పోంగళ్ళు

రావూరు, సెప్టంబరు14ప్రభాతవార్త రావూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లి నెల పోంగళ్ళు కార్యక్ర మం ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అ మ్మవారికి కోలుపు నిర్వహించి నెల రోజులు పూర్తి యిన సందర్భంగా ఈ పోంగళ్ళు కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూలాంగి సేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తప్పెట్ల మోతతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకోని పోంగళ్ళు పెట్టుకోని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

పీహెచ్‌డీ పట్టా పొందిన అమృతవల్లి

నెల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త –వైద్యం హరి నాథపురంనకు చెందిన పోలీసు డిపార్టుమెంట్ ఇంటిలి జెన్స్ విభాగంలో రిటైర్డ్ సబ్ ఇన స్పెక్టర్‌గా సేవలం దించినజీవీ పుల్లారెడ్డికుమార్తె జీవీ అమృతవల్లి ప్రాథ మిక విద్యాభ్యాసం జీవీఎస్ స్కూల్ గూడూరు నందు నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్, జగన్ కాలేజీలో బీ ఫార్మసీ పూర్తి చేసీ జేఎస్ఎస్ కాలేజీ ఊటీ నందు ఎంఫార్మసీ వేల్స్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ డిగ్రీ పూర్తి చేసి వేల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఐకే గణేష్, గైడ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయలక్ష్మీల చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా డాక్టరేట్ పొందడం జరి గిందని, అమృతవల్లి ప్రస్తుతం చెన్నైలో ఉంటూ అపెక్స్ లేబరేటరీ చెన్నైలో మేనేజర్‌గా సేవలు అందిస్తూ మొక్కల ఆధారంగా తయారు చేసిన ఈక్విప్మెంట్లు(మందులలో కలిపే సహాయక పదార్థాలు) అభివృద్ధి, వాటి వినియోగం నోటీ మార్గం ద్వారా మందులు అందించే విధానంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పొందడం జరిగింది. జీవీ అమృతవల్లి భర్త వై.సంజయ్‌రెడ్డి రెనాల్ట్ కార్స్ కంపెనీలో చీఫ్ డిజైన్ ఇంజనీర్‌గా సేవలందిస్తూ ఉన్నారు. జీవీ పుల్లారెడ్డి రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోలీసు డిపార్టుమెంట్‌లో మంచి నిజాయితీ కలిగిన అధికారిగా సేవలు అందించడంతో పాటు జనహిత వాత్సల్య ఆశ్రమం పిల్లలు పలువురిని ఇంజనీరింగ్ చదివించడం జరిగింది. మానవసేవమే మాధవ సేవ గ్రూపు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్న వారి సతీమణి పద్మావతికి, వారి కుమార్తె అమృతవల్లి వైద్య రంగంలో మొక్కల ద్వారా ఓరల్ డెలివరీ సిస్టంపై అనేక పరిశోధనలు చేసి, రోగులకు నాణ్యమైన మంచి మందులు అందించేందుకు కృషి చేసే క్రమంలో డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, మానవ సేవయే మాధవ సేవ టీం నిర్వా హకులు అరవ పరిమళ, ఆర్ ఇందిరా, విశ్వనాథరావు, కల్పం శ్రీనివాసులు, విజయమ్మ, జయశ్రీ, జీవీ పుల్లారెడ్డి కుమార్తె జీవీ అమృతవల్లి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

సమాజంలో విద్యా విస్తరణకు ప్రైవేటు ఉపాధ్యాయుల కృషే కీలకం: అపస్మా రాష్ట్ర నాయకులు

పొదలకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త సమాజంలో విద్యా విస్తర్లకు ప్రైవేటు ఉపాధ్యా యుల కృషే కీలక మని అపస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసి,విష్ణు ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యా క్షులు ఎంవి సుబ్బా రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీధర్ తదితరులు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం పొదలకూరు పట్టణంలోని సంగం రోడ్ లోని కెసిఆర్ ఎస్ కల్యాణ మండపంలో అపస్మా ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాల ఉత్తమ ఉపా ధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి – రాపూరు యూనిట్ పరిధిలో అపస్మా పరిధిలో పని చేస్తున్న పలు ప్రైవేటు పాఠశాలల నుంచి ఎంపికైన 56 మంది ఉపాధ్యాయులను సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేశారు. అదేవిధంగా అపస్మా పరిధి లోని ప్రైవేటు పాఠశాలలో పని చేస్తూ 2025 డీఎస్సీలో ఉద్యోగం పొందిన 7 మంది ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు తులసి విష్ణు ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీధర్ తదితరులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు సమాజంలో విద్యా విస్తరణకు, నాణ్యమైన బోధనకు చేస్తున్న కృషి అపూర్వమని, వారిని గౌరవించడం ద్వారా మరింత ఉత్సాహం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తదనంతరం స్థానిక అమరావతి స్కూల్ కరస్పాండెంట్ కే. సురేష్, సాయినాథ్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వమే సత్కరిస్తున్నదని, అలాగే ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను సైతం గౌరవించడం మనందరి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి అందరూ సహకరించారని, భవిష్యత్తులో మరింత మంది ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యాబోధనలో కీలక పాత్ర పోషించండి

- విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ మువ్వా రామలింగం

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 14,, ప్రభాతవార్త ప్రభుత్వ పాఠశాలల బలోపేతం విద్యాబోధనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యాశాఖ జాయిర్ డైరక్టర్ మువ్వా రామలింగం(ఇన్‌ఫ్రా) పేర్కొన్నారు. నెల్లూరులోని దర్గామిట్ట జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పోటీపడినప్పుడే లక్ష్యాన్ని సాధించగలమని వివరించారు. అనంతరం ఎంఈఓ, ఏపీజీ టీఏ రాష్ట్ర అధ్యక్షులు బి.తిరుపాలు మాట్లాడుతూ విద్యాసంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలలపై ప్రభావం చూపినప్పటికి పాఠ్యాంశాల బోధనకు ప్రాధాన్యమిచ్చి విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యతతో పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఉప విద్యాశాఖ అధికారులు హరిప్రసాద్, ఎంఈ జానకీరామ్, ఎస్‌వి నాయక్, పీపీ నరసింహారావు తదితరులు విద్యావ్యవస్థలోని సమూల మార్పులపై ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం పలువురు ప్రధానోపాధ్యాయులను రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జీటీఏ అధ్యక్షులు, డిప్యూటీ డీఈఓలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కంటే మెరుగైన వైద్యసేవలు

- వైసీపీ దుష్ప్రచారం నమ్మవద్దు

కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : ఆరోగ్యశ్రీ స్థానంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన యూనివర్శల్ హెల్త్ పాలసీ వలన రాష్ట్రంలో ఉన్న అన్ని కుటుంబాలకు గతంలో కంటే మెరుగైన నగదు రహిత వైద్యసేవలు అందుతున్నాయని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో 24 గంటల తర్వాత చికిత్సలకు అనుమతి ఇస్తుంటే ప్రస్తుత నూతన విధానం వలన ఆరు గంటల వ్యవధిలోనే అనుమతి రావడం, దీని వలన సత్వరమే వైద్యం అందుతుందన్నారు. పది రాష్ట్రాల్లో అమలువుతున్న వైద్యసేవలను అధ్యయనం చేసిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన హెల్త్ పాలసీని తీసుకురావడం జరిగిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలో ఉన్న 1.63 లక్షల కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఇప్పటివరకు ఎక్కడా లేని విధంగా అందరికీ నగదు రహిత వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఈ పథకంపై వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తున్నారని, దీనిని ఎవరూ నమ్మవద్దన్నారు. రాష్ట్రంలో ఉన్న 93 శాతం కుటుంబాలకు ఏడాదికి 2.5 లక్షల లోపు మాత్రమే ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఖర్చు అవుతుందని, అందువలన 93 శాతం మందికి బీమా పథకం కిందనే వైద్యం అందుతుందన్నారు. మిగిలిన వారికి 2.5 లక్షల కంటే మించితే వారికి 25 లక్షల వర కు ఈ పథకం కింద వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న తపనతో నూతన యూనివర్శల్ హెల్త్ పాలసీ తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఏఎంసీ చైర్మన్ ను కలసిన వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్

విడవలూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: కోవూరుని యోజకవర్గంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా నియమితులైన బెజవాడ వంశీకృష్ణారెడ్డిని బుచ్చిరెడ్డిపాలెం ఓవేరు కోపరేట్ బ్యాంక్ చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి ఊటుకూరు గ్రామంలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. యువ కుడు మంచి మనసున్న వ్యక్తి వారి కుటుంబ సభ్యులు ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తారని కొనియాడారు. వంశీకృష్ణారెడ్డికి కోదండరామిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలుగోళ్ల ఆశా కిరణం మంత్రి లోకేష్ : నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

- నేపాల్ నుంచి తెలుగువారిని తీసుకురావడంలో మంత్రి లోకేష్ విశేష కృషి

- మంత్రి లోకేష్ చొరువ వల్లే సురక్షితంగా నేపాల్ నుంచి నెల్లూరుకు చేరుకున్న బాధితులు

- మంత్రి లోకేష్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వల్లే సేఫ్‌గా వచ్చామన్నా బాధితులు

నెల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త –వైద్యం తెలుగోళ్ల ఆశా కిరణం మంత్రి లోకేష్ అని నుడా చైర్మన్ కోటంరకెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. నేపాల్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడ ఉన్న తెలుగువారిని సురక్షితంగా తీసుకువచ్చారని ఆయన కొనియాడారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల కంటే వేగంగా స్పందించి, ప్రత్యేక చొరువ తీసుకున్నారని తెలిపారు. నెల్లూరు ఎన్టీఆర్ భవన్‌లో బాధితులతో కలిసి కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. నెల్లూరుకి చెందిన నవీన్, నితీష్‌తో పాటు ఎనిమిది మంది నేపాల్‌లో ఉండే ఆలయానికి వెళ్లారు. అక్కడ ఓ మోటల్‌లో ఉండగా, అల్లర్లు మొదలు అయ్యాయి. వాళ్ళు ఉండే హోటల్‌కి నిప్పు పెట్టారు. దిక్కుతోచని స్థితిలో నవీన్ తనకి కాల్ చేయ్యగా, పార్టీ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. వెంటనే లోకేష్ స్పందించారని తెలిపారు. రాష్ట్రానికి చెందిన వందల మందిని లోకేష్ ప్రత్యేక విమానాల ద్వారా తీసుకొచ్చారని తెలిపారు. సూపర్ హిట్ సభకు కూడా వెళ్లకుండా డే అండ్ నైట్ కష్టపడి అందరిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చారని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు అందరూ లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని వెల్లడించారు. టీడీపీ కోసం పోరాటాలు చేసి, కేసులు పెట్టించుకుని ఇబ్బంది పడ్డ నవీన్ , అతని స్నేహితులను కాపాడిన మంత్రి లోకేష్‌కి రుణపడి ఉంటానని కోటంరెడ్డి అన్నారు. నవీన్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ , కోటంరెడ్డి లేకపోతే తాము అక్కడే ప్రాణాలు కోల్పోయే వాళ్ళమని ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ తమ నాయకుడిగా ఉన్నందుకు గర్విస్తున్నట్లు వెల్లడించారు.

చంద్రహాసినికి ఎమ్మెల్యే కాకర్ల శుభాశీస్సులు

వింజమూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త వింజమూరులోని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గణపం రామకృష్ణారెడ్డి మాధవి దంపతుల ముద్దుల తనయ గణపం చంద్ర హాసినికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారి నివాసానికి వెళ్లి చిన్నారికి ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిరు కానుకను అందజేశారు. ఇటీవల రామకృష్ణారెడ్డి నివాసంలో జరిగిన చంద్రహాసిని వేడుకకు హాజరు కాకపోవడంతో వారి స్వగృహానికి వెళ్లి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతి, గణపవరం సుదర్శన్‌రెడ్డి, చేబ్రోలు వసంతరావు, ఎమ్మెస్ నాయుడు కటకం ప్రసన్న కుమార్, ఎల్లాల రమణారెడ్డి, సీతారెడ్డి, వై.నాగేశ్వరరావు, ఏగినేని శ్రీనివాసులు, కాకర్ల వెంకట్ మధురెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

నేడు మోక్షగుండ విశ్వేశ్వరయ్య విగ్రహావిష్కరణ

కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : కోవూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహ ప్రాంగణంలో సోమవారం ఇంజనీర్స్‌డే సందర్భంగా భారత రత్న ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండ విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని సోమవారం ఈ ప్రాంగణంలో ప్రారంభించేలా ఆర్ అండ్‌బీ కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ. వేణుగోపాల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

సోమవారం ఈ విగ్ర హాన్ని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ ఎం. గంగాధర చేతుల మీదుగా ప్రారంభించేలా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేప ట్టారు. వేణుగోపాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా బా ధ్యతలు స్వీకరించినపటి గురించి ఈ అతిథి గృహ ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా ప్రత్యేక చర్య లు చేపట్టారు. ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన ఆర్‌అండ్‌బీ అతిథి గృహాన్ని ఇటీవల నూతన హంగులతో తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టారు.

నాగమాంబాపురంలో ఉచిత వైద్యశిబిరం

బుచ్చి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని నాగమాంబాపురంలో లయన్స్‌క్లబ్, కత్తిమహేష్ ఆధ్వర్యంలో ఉచిత మోగా న్యూరో వైద్య నిర్వహిం చారు. యామిని న్యూరోకేర్ డాక్టర్ ఎ. యామిని వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారు 120 మంది వరకు వైద్యపరీక్షలు చేయించుకోగా అసరాన్ని బట్టి వారికి మందులు పంపిణీ చేశారు. పక్షవాతం, పక్షవాత నివారణ, మూర్ఛవ్యాధి, తల నొప్పి, మైగ్రేన్, తల తిరగడం, దీర్ఘకాల నొప్పులు, వెన్నుపూస, డిస్క్ సమస్యలు, మెడ, నడుము నొప్పి, నరాల బలహీనత, నీరసం, కండరాల బలహీనత, కాళ్ళు లాడం, తిమ్మిర్లు, మంటలు, బిసి (రక్తపోటు), షుగర్, విషజ్వరాలకు ప్రత్యేకంగా పరిక్షించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు నిత్యం కొద్ది సేపు వ్యాయామం చేయాలని సూచించారు. పొగాకు వేసుకోవడం, ఆల్కహాల్ సేవించడం వంటివి మాని వేయాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో కత్తిమహేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సరాబు నాగేశ్వరరావు, తదతరులు పాల్గొన్నారు.

అధికారులు తక్షణ స్పందన భేష్

- హర్షం వ్యక్తం చేస్తున్న మర్రిపాడు మండల ప్రజలు

- విద్యార్థిని పరామర్శించిన తహసిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్

మర్రిపాడు ,సెప్టెంబరు 14,ప్రభాతవార్త : మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ పాఠశాలలో ప్రిన్స్‌పాల్ పేతన స్వామి చేతిలో విద్యార్థి గాయపడిన విషయం తెలుసుకున్న మర్రిపాడు ఎస్ఐ కె.శ్రీనివాసులు అప్రమత్తంగా వ్యవహరించి జవహర్ నవోదయ పాఠశాలకు వెళ్ళి ఎలాంటి వివాదాలు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థిసంఘ నాయకులకు నచ్చచెప్పి సమస్యను సర్ధిచెప్పి సమన్వయం చేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా స్పందించి వైస్‌ప్రిన్స్‌పాల్ పై చర్యలకు సిఫార్సు చేయగా గాయపరచిన వైస్‌ప్రిన్స్‌పాల్ పేతనస్వామి ని సస్పెండ్ చేస్తూ నవోదయ విద్యాలయ కమిటీ డిప్యూటీ కమీషనర్ అభిజిత్‌బేరా ఫ్యాక్స్ ద్వారా ఉత్తర్వులు జారీచేశారు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు విలేకర్లకు తెలిపారు. విద్యార్థి మహేష్ విషయంపై ఆరా తీసిన స్థానిక తహసిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ వెంటనే విద్యార్థి మహేష్ దగ్గరికి వెళ్ళి ఆప్యాయంగా పలకరిస్తూ పరామర్శించి విద్యార్థి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. మండల పరిధిలో జరిగిన ఈ ఘటనపై అధికారుల తక్షణ స్పందన చూసిన మర్రిపాడు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.